సాయంకాలం అయిదున్నర. దక్షిణ గోదావరి జిల్లా మాధవవరం తాలూకా రామభూపాల పట్నం. మామూలుగానే ఆ బుధవారం కూడా ఆ చుట్టుపక్క ఇరవై ముప్పై గ్రామాల జనం అక్కడ గుమి గూడారు. ఆ వూరికి వచ్చే దోవలన్నిటా తట్టలతో. కావిళ్ళతో. సైకిళ్ళతో రిక్షాలతో. ఒంటెద్దు బళ్ళతో. గుర్రబ్బళ్ళతో సామాన్లు వట్టుకుపోతూన్న జనం. ఆ సంత చావిళ్ళ చుట్టూ గోనె పట్టాలమీదా. యీత చాపల మీదా నులక మంచాలమీదా పరిచి ఉంచిన వివిధ రకాల వస్తువులతో బేరసారాలతో తీరిక లేకుండా ఉన్న జనం. ఆ జనం ధ్వనులు దూరానికి ఒకే శబ్దంగా వినవస్తు న్నాయి.

అయిదు అడుగుల పొడవూ, మధ్య రకం లావూ. ఉబ్బిన బుగ్గలూ. చిన్న కళ్ళూ. దళసరి పెదాలూ. కొద్దిపాటి బొంగురు గొంతుతో రామస్వామి గాజుల బేరాలు చేసి చేసి జనం పలచబడటంతో ఊపిరి పీల్చుకొంటున్నాడు. పర్లకిపూడికి చెందిన వీరమ్మ అనే హరిజన మహిళ గాజుల ధరలు తెలుసుకుంటోంది. సుమారు ఓ పది నిమిషాలు ఆమెకి కావల్సిన వివరాలు చెప్పి- "రజను గాజులూ ఓ రాత్రి ఖరీదు" అన్నాడు రామస్వామి.

అలా మొదలయింది.

రామభూపాలపట్నం జనాభా 5.682. ఆయకట్టు 7876 ఎకరాలు. పట్టాదార్ల సంఖ్య 974. మెరక భూములు మాత్రం కలవారు 462. పదెకరాలు మించి కలిగిన రైతులు237 ఈ రెండువందలముప్పయ్యేడు మందిలో ముగ్గురు బ్రాహ్మణులు. ఒక రాజు. ఏడుగురు కోమట్లు మినహాయించితే మిగి లినవారిలో గొల్లలు 82. తెలగా 78. పెరి కీలు 66. మొత్తం జనాభాలో హరిజనుల సంఖ్య 2.734. గత జనాభా లెక్కల ప్రకారం గొల్లలు 827. తెలగాలు 1285. పెరికీలు 627. మిగిలినవారు అల్పసంఖ్యా కులు.

రామస్వామి గొల్లకులానికిచెందినవాడు. అతను చేసిన వేళాకోళం కారుచిచ్చులా వ్యాపించింది. ముప్ఫయిరెండుగంటలతో కలసి వీరమ్మ భర్త ఆదుకాణం మీదకు దాడిచేసాడు. ఆమర్నాటికు అక్కడ రామ స్వామి కొట్టుపెట్టిన చిహ్నాలు మిగలలేదు. రామస్వామి మాత్రం తప్పించుకున్నాడు.

అది అక్కడతో ఆగలేదు.

పర్లాకిపూడికి రామభూపాలపట్నంరెండు. న్నర మైళ్లు మద్రాసునుంచి కలకత్తాపోయే గ్రాండ్ ట్రంక్ రోడ్డునుంచి ఎక్కడికి పోవాలన్నా పర్లాకిపూడి గ్రామస్థులకి ఆ ఊరుమీదుగా వెళ్ళకతప్పదు.

ఇది జరిగిన తొమ్మిదిరోజులకి సరిగ్గా 1984వ సంవత్సరం జనవరి అరవతారీఖున రామభూపాలపట్నానికి చెందిన మాధవ రావు అనే పెరికీ కులానికి చెందిన ముప్ఫై అయిదెకరాల రైతు తల ఆ రెండుఊళ్ళనూ కలిపే రోడ్డుమీదకి కుక్కలు లాక్కువచ్చి పీకుతోండగా కనిపించింది.

అంతవరకూ పేపర్లకి ఎక్కని ఆరెండు గ్రామాలూ ఆ సంఘటనతో వెలుగులోకి వచ్చాయి. రాజంపూడి పోలీసు స్టేషన్‌కి చెందిన రాఘవరావు అనే సబిన్స్పెక్టర్ చెప్పినదాన్ని బట్టిచూస్తే-


"ఇది ఒకఉద్దేశపూర్వకమయిన హత్య. హతుడి తలమీద కనిపిస్తున్న దెబ్బలే ప్రాణం పోటానికి కారణమని డాక్టర్ల అభి ప్రాయం. ప్రాణం పోయాకనే గొడ్డలి వంటి ఆయుధంతో శరీరంనుంచి తలను వేరుచేసినట్లు తెలుస్తోంది. చుట్టుపక్కల పదిమైళ్ళలోగల నూతులూ. చెరువులూ. కాలవలూ. గాలించినా హతుడి మొండెం దొరకలేదు. దీన్నిబట్టి శవం జాడలు తెలియకుండా కాల్చివేయబడినట్టూ. లేదా అందుకు ప్రయత్నాలు జరిగినట్లూ ఊహించవచ్చు. జరిగినదంతా చూస్తే హతుడిని పట్టుకుని, కొట్టి, చంపివేసి. ఆ తర్వాత గొడ్డలితో ముక్కలు ముక్క లుగా నరికి. గోనెవంటి దానిలోవేసి. మూతి బిగించి కట్టి తీసుకుపోతుం డగా వదులుగా వున్న ముడి జారి పోగా అందులోంచి యీ తల పడిపోయి రోడ్డు పల్లంలోని తుప్పల్లోకి దొర్లిపోయి ఉండాలి. యీ పని చేసినవాళ్ళు కొంత దూరం పోయాక చూసుకున్నా కంగారులో వాళ్ళకి తెలీకపోయి ఉండాలి. లేదా చూసు కోకపోడమయినా జరిగుండాలి కాబట్టి ఈ హత్య ఉద్దేశపూర్వకమనడంలోనూ. ఒక వ్యక్తి కాక కొందరు వ్యక్తులు కలిసి చేసా రనడంలోనూ ఎటువంటి సందేహానికి చోటు లేదు."

జనవరి పన్నెండో తారీఖు రాత్రి పద కొండు గంటల ప్రాంతంలో కొద్దిగా మాసిన గడ్డంతో ముఖంతో ఆందోళనతో వెనక్కి వెనక్కి చూసుకుంటూ రామ నాథం అనే పౌరుడు రాజంపూడి పోలీస్ స్టేషన్ మెట్లెక్కాడు. డ్యూటీలో ఉన్న సిబ్బంది అంతా విని 'పొద్దుట చూద్దాం' అన్నారు. అతను సబిన్స్పెక్టరు ఇంటి అడ్రసు కనుక్కుని అక్కడికి వెళ్ళాడు. ఆయన దొరకలేదు. శరభవరం అనే గ్రామంలో మకర సంక్రమణానికి ముందు జరిగే కోడి పందాలలో యిరు వర్గాల మధ్య ఏర్పడిన ఘర్షణ చల్లార్చడానికి వెళ్ళారు. రామనాథం అంతటితో ఊరుకోలేదు. అప్పటికప్పుడు సైకిలు వేసుకుని రాజం పూడికి నాలుగుమైళ్ళ దూరంలో ఉన్న రంగాపురం చేరుకున్నాడు. ఎం.ఎల్.యే. నారాయణస్వామిని కలిసాడు. రాత్రి ఒంటి గంటవేళ చలిలో ముడుచుకు పడుకున్న ఆ బంగా చాలా ప్రయత్నం మీద గాని మేలుకోలేదు.


—"అయితే ఏం చెయ్యమంటావ్."

కళ్ళు నులుముకుంటూ ఆవలింతలు పోడానికి నోటి దగ్గర చిటికలు వేశాడు నారాయణ స్వామి.

"మీరు బయల్దేరాలి. వాళ్ళు ఆరు వందల మందికి తక్కువ వుండరు! తెల్లవారేసరికి పట్నంలో నలభయి ఏభయి శవాలులేస్తాయి. తెలగాలకీ. గొల్లలకీ గొడవలు యిప్పటివి కావు. వాటి మధ్యకు యితర కులాలు ఏనాడూ రాలేదు. పెరికీల మాటసాయం మాత్రం తెలగాలతోనే వుండేది. మాధవ



# రిపోర్టు



## వివినమూర్తి

రావు హత్యకు కారణం గొల్లలే అని పెరికీలు నమ్ముతున్నారు. వాళ్ళకు యీ నమ్మకం కలిగించినది తెలగాలే అంటున్నారు. నిజం ఎవ్వరికీ తెలీదు. మొత్తం మీద పర్లాకిపూడి హరిజనులూ రామభూపాలపట్నం హరిజనులూ ఒక్కటయారు.

రామనాధం మాటలలో కంగారు నారాయణస్వామిని కదిలించలేదు.

"నువ్వు చూశావా? లేక విన్నావా?" అంటూ అడిగాడు. గుమికూడిన జనాన్ని స్వయంగా తను చూసానని. వాళ్ళు అనుకుంటున్నది విన్నాననీ చెప్పాడు రామనాథం. ముందుగా మేలుకొంటే మంచిది" అన్నాడు.

"ఉదయం చూదా"మంటూ లోపలికి వెళ్ళిపోయాడు నారాయణస్వామి. రామనాధాన్ని పంపేసి నౌఖరు తలుపులు వేసుకున్నాడు.

ఆ రాత్రి ముగిసింది. ఆంధ్రదేశంలో సూర్యుడు మామూలుగానేబయటకి వచ్చాడు. చలిగాలి మామూలుగానే వీచింది. గ్రామాల్లో భోగిమంటలు మామూలుగానే లేచాయి. అభ్యంగన స్నానాలు మామూలుగానే జరిగాయి. జనం కొత్త బట్టలు మామూలుగానే తొడుక్కున్నారు. హరిదాసులు మామూలుగానే హరినామస్మరణ చేస్తూ గ్రామవీధులు కలియ తిరిగారు. గంగిరెద్దులు ఊరేగాయి. ముంగిళ్ళకు రంగవల్లులు కొత్త అందాలు తెచ్చాయి. బంతిపూలు విరబూసాయి.

కాని—

రామభూపాలపట్నం గొల్లలలో ముప్ఫయిరెండుమంది శవాలు అక్కడ భోగిమంటలకోసం పేర్చిన కలపతో తగలబడుతున్నాయి. ఆరుగురు హరిజనుల శవాలు యిద్దరు తెలగాల శవాలూ ఆ వూరి పెద్ద వీధిలో పడున్నాయి. అయిదు రోజులపాటు యిరవై మంది నిర్విరామంగా శ్రమించినా అక్కడక్కడ మానవ శరీరావశేషాలు దొరుకుతూనే వచ్చాయి. దాదాపు రెండు వేల గడప నామరూపాలు లేకుండా కాలిపోయింది. ముప్ఫయి మైళ్ళ నుంచి ఒగుర్చుకుంటూ వచ్చిన ఫైరింజన్లకు ఏడుపు గోడలతో మొండి గోడలు ఎదురొచ్చాయి.

మూడు వందల అరవయి ముగ్గురు హరిజనులనీ. అరవై ఏనమండుగురు తెలగాలనీ నలభై ఆరుగురు గొల్లలనీ నిర్బంధంలోకి తీసుకున్నారు.

రంగరాజు అనే ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం :

"రాత్రి పన్నెండవుతోంది. తలకడుగులు కోసం రాత్రి ఒంటి గంటకే మంగలిని రమ్మన్నాను. మా ఆవిడ పొయ్యి అంటించి నీళ్ళు కాచ ఉపక్రమిస్తోంది. కాలకృత్యానికి చెంబు పట్టుకొని బయటకు వచ్చాను. రామస్వామి కొట్టుని నాశనం చేసాక మూడునాలుగు సార్లు పర్లాకిపూడి హరిజనులకి మా వూరి



మదరాసులో శ్రీ రాజా లక్ష్మి ఫౌండేషన్ తనకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతున్న డాక్టర్ కె. వి. రావు. ఎం. డి. న్యూయార్క్.



శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు గ్రహీతలకు అమెరికా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే డాక్టర్ కె. వి. రావు ఇటీవల మదరాసు వచ్చినప్పుడు ఆయనకు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి వి రమణయ్యరాజా (ఎడమ ప్రక్క) సన్మానం చేశారు. డాక్టర్ కె. వి రావు ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఉపాధ్యక్షులుగా వున్నారు.

గొల్లలకీ గొడవలు జరిగాయని చెప్పుకున్నారు. గొల్లలు పోలీసు రిపోర్టు యిచ్చినా ఆ కాగితం తీసుకోలేదనీ యిన్స్పెక్టరు హరిజనుల తరపున మనిషనీ అనుకున్నారు. గత్యాగత్యా ఏదో రోజున పెద్ద గొడవే జరుగుతుందని. గొల్లలు ఊరుకోరనీ. పెరికీలను కలుపుకోడానికి ప్రయత్నిస్తున్నారనీ. అందుకు తెలగాలు అడ్డుపడుతున్నారనీ. మా వూరు రకరకాలుగా రూమర్లు వింటున్నాం.

వల్లంపూడి హరిజనుల మీద దాడి జరిగినా గొల్లలకీ మా వూరి హరిజనులకీ మధ్య గల సత్సంబంధాల దృష్ట్యా వీళ్ళు కలగ జేసుకోరని కూడా మేం నమ్ముతూవచ్చాం. కానీ మా అభిప్రాయాలు తప్పయాయి. నేను చెరువుగట్టు ఎక్కి సర్దుకుంటూండగా ఏదో శబ్దంలా వినిపించింది. ఎవరో వస్తున్నట్టయింది. యాదాలాపంగా చూసాను. జనం ప్రవాహంలా సాగివస్తున్నారు. ఎవరూ గట్టిగా మాట్లాడటం లేదు. సన్నగా వినిపిస్తున్న వాళ్ళగొంతులు స్పష్టంగా వినపట్టం లేదు. నా అంచనా ప్రకారం వెయ్యి మంది ఉంటారు. చెరువుగట్టు పల్లంలో గోవయ్య యిల్లుఉంది. అతను ఊరికి పెద్ద మోతుబరి. గొల్లకులస్థుడు. ఆ ఇంటిముందు గుంపు ఆగింది. ఓవ్యక్తి తలుపుతట్టాడు. కొంతగుంపు ముందుకు సాగింది. కొద్ది నిముషాలలో తలుపులు తెరుచుకున్నాయి. వెనువెంటనే మూసేయడానికి ప్రయత్నం జరిగింది. ముందు నిలుచున్నవాళ్ళు తలుపుమూస్తున్న మనిషిని బలవంతంగా బయటికి లాగారు. రెండు తలుపులూ బార్లా తెరిచారు. 'ఏం కావాలి!' అంటూ పెదరెక్కలు విరిచి పట్టుకున్న మనుష్యులమధ్య గిజాయించుకుంటూ అడుగుతున్నాడు గోవయ్య. అతని గొంతుక నాకు అంచనా తెలిసింది. "రామస్వామీ" అంటూ ఓ గొంతుక పెద్దగా అరిచింది. ఎవరిదో నాకు తెలియదు. మా వూరి గొంతులాలేదు. నాకు తెలీదని కాబోలు. అతను అంటున్నాడు. అంతలోనే 'అమ్మా'! అన్న అరుపు మరుక్షణంలో గోవన్న వాలిపోయాడు. కొందరు అతన్ని యీడుస్తున్నారు. నా చేతిలో చెంబు జారిపోయింది. జరిగింది అర్థమయే సరికి నా వళ్ళు వణికిపోతోంది. ఏం చేస్తున్నానో తెలీదు ఎలా పరిగెత్తానో తెలీదు. చేలకు అడ్డుబడి పరిగెత్తాను. మర్నాడు నేను తిరిగి వచ్చేసరికి - యింకేముంది? ఊరుస్వరూపమే మారిపోయింది. నిజానికి రామస్వామి ఏనాడో వూరు దాటేశాడు. అతని ఆచూకీ తెలియవచ్చన్న ప్రతి గొల్ల కులస్తునికీ మరణం తప్పలేదు.

ఈ దొమ్మీలో కీలకపాత్ర వహించిన దెవరన్నది ప్రధాన ప్రశ్న కాదు. అయితే ప్రభుత్వ విచారణ ఆ దిశగానే సాగింది. కొందరు వ్యక్తులకులాగే కొన్ని ప్రభుత్వాలకు కూడా సమస్యలకు పరిష్కారం కాక కప్పిపేత మాత్రమే అవసరమవుతుంది. అవాంఛనీయ సంఘటనలు జరిగితే వాటి ద్వారా కూడా తమ ప్రాబల్యాన్ని యినుమడింపజేసుకునే ఆలోచన కొందరికి వుంటుంది. వారు ప్రభుత్వాలలో వుండటం తటస్థిస్తే ఏ అవాంఛనీయ సంఘటనకూ సరయిన ఆధారం కనుపించకుండా పోతుంది.

